నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023

RANGAREDDY

పేజీలు : 8
PAGES





# గిరి వికాసం

- ఎస్టీలు, చెంచు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు
- గిరిజనుల బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు గిరి వికాస పథకం అమలు
- వారి భూముల్లో బోరు తవ్వించి..మోటరుతోపాటు విద్యుత్తు లైన్ వేసి సాగుకు యోగ్యంగా మార్చడం
- జిల్లాకు విడుదలైన రూ.2.88 కోట్లు.. ఇప్పటివరకు రూ.2.51 కోట్ల నిధులు ఖర్చు
- ఐదెకరాలకుపైగా ఉన్న 326 మంది రైతుల ఎంపిక
- గిరి వికాసం పథకం కింద 107 బ్లాక్‌ల అభివృద్ధి

గిరిజనులను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావడంతోపాటు వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. చెంచులు, ఎస్టీల బీడు భూములను సాగుకు యోగ్యంగా మార్చేందుకు వాటిలో ఉచితంగానే బోర్లు తవ్వించి మోటరుతోపాటు పైపులు, విద్యుత్తు సరఫరాను కల్పించాలనే ఉద్దేశంతో గిరి వికాసం పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఐదు ఎకరాలకుపైగా భూములున్న గిరిజనులను మాత్రమే ఈ పథకానికి అర్హులుగా ఎంపిక చేసింది. అయితే ఈ పథకంలో భాగంగా జిల్లాకు ప్రభుత్వం రూ.2.88 కోట్లు విడుదల చేయగా.. ఇప్పటివరకు రూ.2.51 కోట్లను అధికారులు గిరి జన భూముల అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. జిల్లావ్యాప్తంగా 228 బ్లాక్‌లను గుర్తించి 1,474 ఎకరాలను గిరి వి కాసం పథకం అమలుకోసం ప్రతిపాదనలు పంపగా.. 180 బ్లాక్‌ల్లోని 1,200 ఎకరాలకు మాత్రమే సర్వే ప్రక్రియ పూర్తైంది. ఇప్పటివరకు 107 బ్లాక్‌ల్లోని 747 ఎకరాలకు సంబంధించి 326 మంది గిరిజన రైతుల భూముల్లో బోర్లు వేయించి.. మోటర్లు బిగించి, విద్యుత్తు సరఫరా కల్పించి అధికారులు సాగుకు యోగ్యంగా మార్చారు. కాగా జిల్లాలో ఎంపిక చేసిన బ్లాక్‌ల్లోని గిరిజనుల భూములను సాగులోకి తెచ్చేందుకు వారు చర్యలను ముమ్మరం చేశారు. మరోవైపు జిల్లావ్యాప్తంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు 1,20,652 మంది ఉన్నారు. ఈ పథకంలో రూపాయి ఖర్చు లేకుండానే బీడు భూములు సాగులోకి వస్తుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - వికారాబాద్, డిసెంబర్ 18, (నమస్తే తెలంగాణ)

8

# ధాన్యం @ రూ.3500

## సన్న రకానికి రికార్డు స్థాయి ధర

- మద్దతుకంటే రూ.1300 అధికం
- గతంలో ఎన్నడూ లేని విధంగా రేటు

ఆర్ఎన్ఆర్(తెలంగాణ సోన) ధాన్యం ధర రికార్డు సృష్టిస్తున్నది. క్వింటాల్ ధర రూ.3,500కు లభిస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధర పలుకుతున్నది. గత సీజన్‌లో క్వింటాలుకు రూ.2,600 మాత్రమే ఉన్నది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,203 ఉండగా.. మార్కెట్‌లో రూ.వెయ్యి నుంచి రూ.1,300 అధికంగా వస్తున్నది. ఈ రకం బియ్యం సన్నగా ఉండటం, క్వాలిటీ బాగుండడం, నూనెశాతం తక్కువగా ఉండడంతో వ్యాపారులు ధరలను పెంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా గతంలో వేసే బీపీటీ (సోన రకం), దొడ్డు రకం ధాన్యాన్ని రైతులు అంతగా సాగు చేయకపోవడం కూడా ఆర్ఎన్ఆర్‌కు డిమాండ్ పెరిగింది. అన్ని మార్కెట్లలో పెద్ద మొత్తంలో ధర లభిస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో ఈ వానకాలంలో రైతులు 1,30,751 ఎకరాల్లో వరిసాగు చేయగా, 3,34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనా వేస్తున్నారు. - షాబాద్, డిసెంబర్ 18



మధ్య పేజీలో..




# ధరణిపై ఫోకస్

రంగారెడ్డి జిల్లాలో ధరణి రిజిస్ట్రేషన్లలో జరిగిన అక్రమాల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు

- పెండింగ్‌లో ఉన్న 35 వేలకు పైగా దరఖాస్తులను పునః పరిశీలన కోసం తహసీల్దార్లకు తిప్పి పంపివేత
- ఆ.. 98 అక్రమ ధరణి రిజిస్ట్రేషన్లు రద్దయినట్లేనా!
- సీసీఎల్ఏ స్థాయిలోనే రద్దు చేసేందుకు అవకాశం

జిల్లాలో ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. పోర్టల్‌లో పరిశీలనలో ఉన్న 35 వేలకు పైగా పెండింగ్ దరఖాస్తులన్నింటినీ పునఃపరిశీలించాలని తహసీల్దార్లకు తిరిగి పంపించడంపై సందిగ్ధత నెలకొన్నది. ఇప్పటివరకు ఆన్‌లైన్ రిపోర్టుల ఆధారంగానే కలెక్టర్ ఆమోదించడమో ? లేక తిరస్కరించడమో చేసేవారు. అయితే ఇకపై ఆన్‌లైన్ రిపోర్టులతోపాటు మ్యానువల్ రిపోర్టులను కూడా క్షుణ్ణంగా పరిశీలించాకే ధరణి అర్జీలపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ భారతి నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కాగా ధరణి దరఖాస్తుల పరిస్థితి మళ్లీ మొదటికే రావడంపై దరఖాస్తుదారులు ఆవేదన చెందుతున్నారు. కలెక్టర్ ఆమోదం లేకుండా ధరణిలో రిజిస్ట్రేషన్లు అయిన 98 దరఖాస్తులను రద్దు చేసే అవకాశం సీసీఎల్ఏకు మాత్రమే ఉండగా.. ఆ దిశగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోనట్లు తెలుస్తున్నది.

7

–రంగారెడ్డి, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)